janodaya
# జనోదయ
RNI No - APTEL/2022/81596
కరీంనగర్ సోమవారం 05.01.2026 సంపుటి : 03 సంచిక : 35 పేజీలు : 08 వెల: రూ.5
Karimnagar Monday 05.01.2026 Volume: 03 Issue 35 Pages 08 Cost 5/
తెలుగు దినపత్రిక

## ప్రియాంక గాంధీకి కీలక బాధ్యతలు



2



## కేసీఆర్ నాయకత్వంలో మరో జలపోరాటం

- కృష్ణా జలాల్లో తెలంగాణ వాటా ఎంతనో కూడా రేవంత్‌కు అవగాహన లేదు
- వీళ్లు తెలంగాణ నీటి హక్కులను కాపాడుతరా..?
- కృష్ణా జలాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అన్యాయాన్ని ప్రజాక్షేత్రంలో ఎండగడుతాం
- మాజీ మంత్రి హరీశ్‌రావు వెల్లడి

6



### మళ్లీ తెలంగాణ సెంటిమెంట్ రెచ్చగొడుతున్న బీఆర్ఎస్ నేతలు : జగ్గారెడ్డి



## ఏప్రిల్‌లో రెండో విడత ఇందిరమ్మ ఇళ్లు

### మంత్రి పొంగులేటి క్లారిటీ



**ఖమ్మం, జనవరి4 :** తెలంగాణ రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆదివారం ఖమ్మం రూరల్ ఏదులాపురం మున్సిపాలిటీ టెంపుల్ సిటీ చిన్నతండలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మీడియాతో మాట్లాడారు. పేద వారికి భద్రత కల్పించాలని అనేక కార్యక్రమాలు చేపట్టామని వెల్లడించారు. కేసీఆర్ ప్రభుత్వంలో హాస్టల్ విద్యార్థులకు చాలీచాలని భోజనం పెట్టిందని ఆరోపణలు చేశారు. తమ ఇందిరమ్మ ప్రభుత్వంలో మెస్ చార్జీలతో పాటు కాస్మొటిక్ చార్జీలు పెంచామని తెలిపారు. ప్రజా ప్రభుత్వంలో అభివృద్ధి, సంక్షమం రెండు కళ్లలా చేసుకుంటూ పోతున్నామని చెప్పుకొచ్చారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం లాగా బొమ్మలు చూపించమన్నారు. ఏప్రిల్‌లో రెండో విడత ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని స్పష్టం చేశారు. తమ ప్రభుత్వంలో ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి పేర్కొన్నారు.

## వెనెజువెలా తాత్కాలిక అధ్యక్షురాలిగా డెల్సీ రోడ్రిగ్స్



వెనెజువెలా అధ్యక్షుడు నికోలస్ మదురోను అమెరికా సైన్యం బంధించడంతో తాత్కాలిక అధ్యక్షురాలిగా ఆ దేశ ప్రస్తుత ఉపాధ్యక్షురాలు డెల్సీ రోడ్రిగ్స్ నియమితులయ్యారు. రోడ్రిగ్స్‌ను తాత్కాలిక అధ్యక్షురాలిగా నియమిస్తున్నట్లు ఆ దేశ సుప్రీంకోర్టు ప్రకటించింది.

6

## 'ఒలింపిక్స్-2036' నిర్వహణకు సన్నద్ధం



4

## పెద్దపులుల కదలికలపై స్పష్టతేది?

### 17 రోజులుగా వీడని ఆందోళన



గత 17 రోజులుగా పెద్ద పులుల సంచారంపై బెల్లంపల్లి అటవీ రేంజ్ పరిధిలోని ప్రభావిత గ్రామాల్లో ఆందోళన నెలకొంది.

## హరీశ్ గుంటనక్క

- కుక్కను తోక ఊపినట్లుగా వ్యవహారం
- మరోసారి రెచ్చిపోయిన కవిత

అసెంబ్లీలో బిల్లులపై చర్చ జరుగుతుంటే ప్రతిపక్షం ఉండొద్దా?

సభ నుంచి వాకౌట్ చేయాలనే నిర్ణయం హరీష్ రావుదేనా?

బీఆర్ఎస్ పార్టీలో హరీష్ రావు ఒక గుంపును తయారు చేస్తున్నారు

గత ప్రభుత్వంపైన నిందలు వేయడమే ఈ సర్కార్ పనా?

తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కవిత మరోసారి హరీష్ రావుపై హాట్ కామెంట్స్ చేశారు. వ్యక్తిగతంగా హరీష్ రావును ఒక్క మాట అంటే సభని బైకాట్ చేస్తారా అంటూ ప్రశ్నించారు. ఆ అంశంపై వాకౌట్ చేస్తే.. తరువాత సభకు రావొచ్చు కదా? అని అన్నారు. ఆదివారం నాడు సూర్యాపేటలో మాట్లాడిన కవిత.. అసెంబ్లీ జరిగిన తీరుపైనా.. హరీష్ రావుపైనా తీవ్ర వ్యాఖ్యలు చేశారు.

2



# పెద్దపులుల కదలికలపై స్పష్టతేది?

## 17 రోజులుగా వీడని ఆందోళన

**జనోదయ, బెల్లంపల్లి, డిసెంబర్ 4:**

గత 17 రోజులుగా పెద్ద పులుల సంచారంపై బెల్లంపల్లి అటవీ రేంజ్ పరిధిలోని ప్రభావిత గ్రామాల్లో ఆందోళన నెలకొంది. రైతులు పత్తి చేలు, పొలాల వైపు వ్యవసాయ పనులకు వెళ్లాలంటే భయపడుతున్నారు. గత నెల 19 నుండి బెల్లంపల్లి అటవీ రేంజ్ పరిధిలోని పెద్ద బుగ్గ, కన్నాల అడవుల్లో కొమురం భీం జిల్లా నుండి వలస వచ్చిన పెద్దపులి కదలికలు అధికమయ్యాయి. 8 నెలల నుండి ఇదే అడవుల్లో తిర్యాణి టైగర్(పెద్దపులి) సంచరిస్తున్నట్లు స్పష్టమైన సమాచారం ఉంది. పెద్ద బుగ్గ అటవీ ప్రాంతం పెద్దపులి ఆవాసానికి అనువైనదిగా తేలిపోయింది. ఈ అడవుల్లో పెద్దపులికి సమృద్ధిగా నీటి సౌలభ్యత, సరిపడ ఆహారం ఉన్నట్లు గత సంఘటనల ఆధారంగా తేటతెల్లమైంది. బుగ్గ అటవీ ప్రాంతంలో నీటి ఊటలు, అటవీ ప్రాంతాన్ని ఆనుకుని బుగ్గ గూడెం ప్రాజెక్టు ఉండడంతో పాటు కాసిపేట, బెజ్జూర్ వరకు దట్టమైన అడవులు ఆనుకొని ఉండడం తో పెద్దపులి ఈ ప్రాంతాన్ని ఆవాసంగా చేసుకొని సంచరిస్తున్నట్లు తేలింది. గత ఏడాది ఇదే సీజన్ లో కూడా పెద్దపులి బుగ్గ అడవులను ఆధారంగా చేసుకుని సంచరించింది. బుగ్గ అడవుల్లో పెద్ద పులి సంచరిస్తున్న సమయంలోనే చంద్రవెల్లి శివారులోని చర్లపల్లి,దుగ్నేపల్లి పరిసరాల్లో కూడా పులి కదలికలు కనిపించడంతో ఈ రెండు ప్రాంతాల్లో వేరు వేరు పెద్ద పులులు సంచరిస్తున్నట్లు ప్రజల్లో అనుమానాలు వ్యక్తం అవుతున్న అధికారులు మాత్రం ఇప్పటి వరకు పెద్ద పులుల కదలికలపై స్పష్టమైన సమాచారం ఇవ్వలేకపోయారు. గత 17 రోజులుగా అటవీ గ్రామాల ప్రజలు పెద్దపులుల భయంతో ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని గడుపుతున్నారు.

**బెజ్జాలలో కనిపించిన పెద్దపులి**

........................................

బెల్లంపల్లి మండలంలోని కన్నాల, బుగ్గ అటవీ ప్రాంతంతో పాటు చంద్రవెల్లి శివారులోని చర్లపల్లి ప్రాంతంలో 17రోజులుగా పెద్దపులి కదలికలు భయాందోళనలకు గురి చేస్తుండగా తాజాగా శనివారం ఉదయం తాండూరు మండలంలోని బెజ్జాల గ్రామంలో పత్తి చేలలో రైతులకు పెద్దపులి కనిపించింది. గ్రామానికి చెందిన మాడావి అమృత్ రావ్ అనే రైతు తన పత్తి చేనులో పనిచేస్తుండగా పెద్దపులి పరిగెడుతూ కనిపించిందని తెలిపారు. గోలేటి అబ్బాపూర్ ఓపెన్ కాస్ట్ వైపు వెళ్ళినట్లు చెప్పారు. శుక్రవారం రోజు కూడా పత్తి చేలలో పెద్దపులిని ప్రత్యక్షంగా చూసినట్లు మడావి అమృత్ రావ్ చెబుతున్నారు. బుగ్గ అడవుల మీదుగా తీర్యాణి టైగర్‌గా భావిస్తున్న పెద్దపులి బెజ్జాల వైపు వెళ్లిందా? కొమురం భీం ఆసిఫాబాద్ అడవుల నుంచి వచ్చిన మరొక పెద్ద పులి అయి ఉంటుందా! అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ఇప్పటికైనా అటవీ ఉన్నతాధికారులు పెద్దపులుల సంచారంపై సమగ్ర సమాచారాన్ని సేకరిస్తూ ఎప్పటికప్పుడు అటవీ గ్రామాల ప్రజలను అప్రమత్తం చేయాల్సిన అవసరం ఉందనే అభిప్రాయాలు ప్రజల నుండి వ్యక్తమవుతున్నాయి.





అబ్బాపూర్ ఓపెన్ కాస్ట్ దారిలో గ్రామస్తులు గుర్తించిన పెద్దపులి పాదముద్రలు

# డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలి



**జనోదయ, జగిత్యాల ప్రతినిధి, జనవరి 04**

జగిత్యాల జిల్లాలో కేంద్రంలో ఆదివారం ప్రబుద్ధ భారత్ ఇంటర్నేషనల్, హైదరాబాద్ కార్యవర్గసభ్యుడు, డిక్కి జిల్లా కోఆర్డినేటర్ నల్ల శ్యామ్ డా. బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి కొక్కు గంగాధర్, సెంట్రల్ సెన్సర్ ఫిల్మ్ బోర్డు అడ్వయిసరీ ప్యానెల్ మెంబెర్, అధ్యక్షులు, భారతీయ జనతా పార్టీ జగిత్యాల పట్టణం పూల మాలతో నివాళ్లు అర్పించి సేవలను స్మరించారు.అంబేద్కర్ దేశానికి అందించిన అమూల్యమైన సేవలు, సమానత్వం, న్యాయం సామాజిక సంస్కరణలో వారి ఆలోచనలు, ఆశయాలను, ఆదర్శాల ద్వారా భవిష్యత్ తరాలు స్ఫూర్తి పొందటంతో పాటు స్మరించుకోవాలని కార్యక్రమం ప్రతి ఆదివారం నిర్వహిస్తున్నామని నల్ల శ్యామ్ తెలిపారు. అంబేద్కర్ గురించి విస్తృతంగా తెలుసుకొనుటకు స్వచ్ఛందంగా ప్రతి ఆదివారం నిర్వహిస్తున్న ఈ కార్యక్రమం అందరూ హాజరు కావాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి మాట్లాడుతు.... అంబేద్కర్ ఆశయాలు చాలా గొప్పవి. ప్రతి ఒక్కరు పాటించి సమాజంను ఆదర్శవంతంగా తీర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో నన్ను భాగస్వామ్యం చేయడం నాకు అదృష్టంగా భావిస్తున్నాను అన్నారు. ఈ కార్యక్రమంలో తక్కళ్ళ దేవయ్య,ఆనంతుల కాంతారావు, కాయితీ శ్రీనివాస్ ,మేనేని రవీందర్ రావు , రాగం రమేష్ , వీర్ల కిషన్ రావు్, కంటె అంజయ్య,రుద్ర మనోహర్, దుమాల గంగాధర్ , సంకె మహేష్,చిట్ల గంగాధర్, ఆముద రాజు, సిరికొండ రాజన్న,మత్రిపల్లి సాగర్ , ముద్దం రాము, మామిడాల రాజ గోపాల్, గడ్డల లక్ష్మన్ , కడార్ల లావణ్య, చంద రాధాకిషన్, తదితరులు పాల్గొన్నారు.

# గుంటనక్క హరీష్ రావు

**మరోసారి రెచ్చిపోయిన కవిత..**

**అసెంబ్లీలో బిల్లులపై చర్చ జరుగుతుంటే ప్రతిపక్షం ఉండొద్దా?**

**సభ నుంచి వాకౌట్ చేయాలనే నిర్ణయం హరీష్ రావుదేనా?**

**బీఆర్ఎస్ పార్టీలో హరీష్ రావు ఒక గుంపును తయారు చేస్తున్నారు**

**గత ప్రభుత్వంపైన నిందలు వేయడమే ఈ సర్కార్ పనా?**

**సూర్యాపేట, జనవరి 4:**

తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కవిత మరోసారి హరీష్ రావుపై హాట్ కామెంట్స్ చేశారు. వ్యక్తిగతంగా హరీష్ రావును ఒక్క మాట అంటే సభని బైకాట్ చేస్తారా అంటూ ప్రశ్నించారు. ఆ అంశంపై వాకౌట్ చేస్తే.. తరువాత సభకు రావొచ్చు కదా? అని అన్నారు. ఆదివారం నాడు సూర్యాపేటలో మీడియాతో మాట్లాడిన కవిత.. అసెంబ్లీ జరిగిన తీరుపైనా.. హరీష్ రావుపైనా తీవ్ర వ్యాఖ్యలు చేశారు. అసెంబ్లీలో బిల్లులపై చర్చ జరుగుతుంటే ప్రతిపక్షం ఉండొద్దా? అని ప్రశ్నించారామె. సభ నుంచి వాకౌట్ చేయాలనే నిర్ణయం హరీష్ రావుదేనా? అని ప్రశ్నించారు కవిత. బీఆర్ఎస్ పార్టీలో హరీష్ రావు ఒక గుంపును తయారు చేస్తున్నారని అన్నారు.అసెంబ్లీ బయట సభలు పెట్టడం కంటే.. చట్ట సభల్లో మాట్లాడటం మంచిదని.. ఈ అవకాశం వదులుకోవడం కరెక్ట్ కాదని కవిత అభిప్రాయపడ్డారు. గుంటనక్క హరీష్ రావు వ్యవహారం.. తోక కుక్కను ఊపినట్లుగా ఉందంటూ ఘాటైన వ్యాఖ్యలు చేశారు కవిత. కృష్ణా పంపకాలల్లో హక్కులు తగ్గించి హరీష్ సంతకం ఎందుకు పెట్టాడో చెప్పి.. పీపీటీ చేయాలని కవిత డిమాండ్ చేశారు. హరీష్ రావు ధన దాహం కోసమే జూరాలా నుంచి శ్రీశైలానికి ప్రాజెక్టును మార్చారని ఆరోపించారు. హరీష్ రావు నిర్ణయాలతోనే సాగునీటి ప్రాజెక్టులకు తీవ్ర నష్టం జరిగిందన్నారు.



ఇదే సమయంలో అసెంబ్లీలో ప్రభుత్వ తీరుపైనా కవిత మండిపడ్డారు. అసెంబ్లీలో కేసీఆర్ తప్పులు చేశాడనే తప్ప.. కృష్ణా నది నీటి వాటాపై చర్చే పెట్టడం లేదన్నారు. ఆల్మట్టి ఎత్తు పెంచుకుంటే ఉత్తరం రాసి వదిలేశారని విమర్శించారామె. కృష్ణా నీటిపై చిత్తశుద్ధి ఉంటే ఎందుకు సమగ్ర చర్చ జరపడం లేదని ప్రశ్నించారు. తుంగభద్ర, కృష్ణా నీటిపై కర్నాటకతో పేచీ ఉంటే.. రెండు రాష్ట్రాల్లోనూ కాంగ్రెస్ ప్రభుత్వాలు ఉన్నా ఎందుకు పరిష్కరించడం లేదన్నారు.కురచ స్వభావంతో గత ప్రభుత్వంపై నిందలు వేస్తూ తమ తప్పులను కప్పిపుచ్చుకుంటున్నారంటూ సీఎం రేవంత్ రెడ్డిపై కవిత మండిపడ్డారు. చిత్తశుద్ధి ఉంటే కర్ణాటక అప్పర్ భద్ర జాతీయ హెూదా తొలగించాలని.. ఆల్మట్టి ఎత్తు తగ్గించాలనే అంశంపై అసెంబ్లీలో తీర్మానం చేయాలని కవిత డిమాండ్ చేశారు.

# కాంగ్రెస్ కార్యకర్తల హక్కుల కోసం ఏ త్యాగానికైనా సిద్ధం

**మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి**

**జనోదయ,జగిత్యాల ప్రతినిధి**

జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్‌లో జగిత్యాల పట్టణ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశం మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి, డీ సీ సీ అధ్యక్షుడు గాజంగి నందయ్య, ప్రత్యేక ఆహ్వానితులు వెంకటస్వామి ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాజీ మంత్రి జీవన్‌రెడ్డి మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికల్లో కార్యకర్తలే రథసారథులన్నారు.1987 నుండి 2019 మినహా జగిత్యాల మున్సిపల్ పై కాంగ్రెస్ జెండావేగురవేసినం. కాంగ్రెస్ పార్టీ  జగిత్యాల పట్టణంలో ఆధిపత్యం కొనసాగుతోందన్నారు.బీ ఆర్ ఎస్ పాలనలో ఐదేళ్ల మున్సిపల్ పాలనలో 16 మంది కమిషనర్లు మార్చిన ఘనత బీఆర్ఎస్‌దేనన్నారు. ఏసీబీ దాడులు, విజిలెన్స్ తనిఖీలు ఎనిమిది మంది అధికారులు జైలు పాలయ్యారని ఎద్దేవా చేశారు. అభివృద్ధి అంటే నాయకుల జేబులు నింపేందుకు కాదు..జగిత్యాల మున్సిపాలిటీపై గౌరీ శంకర్ కు మున్సిపల్ పవర్ ఆఫ్ అట్టర్నీ రాసి ఇచ్చారా. మున్సిపల్ పనులు ఎవరు చేస్తున్నారు.. గౌరీ శంకర్ కన్స్ట్రక్షన్ మినహా ఎవరు చేయవద్దు..అన్న రీతిలో వ్యవహరిస్తున్నారని విమర్శించారు.గౌరీ శంకర్ చెప్పినట్టు చేయకపోతే బదిలీలు.. ఇది జగిత్యాల మున్సిపల్‌లో పరిస్థితి. కాంగ్రెస్ ప్రభుత్వ విధానాలు నచ్చితే మద్దతు తెలుపు.. స్వాగతిస్తాం.ఎన్నడు కాంగ్రెస్ పార్టీ జెండా పట్టని వారు అంతర్గత వ్యవహారాల్లో జోక్యం చేసుకుంటే సహించేది లేదు..దివంగత ప్రధాని రాజీవ్ గాంధీ స్థానిక సంస్థలకు స్వయం ప్రతిపత్తి కల్పించారు. మున్సిపల్ పై పాలక మండలికి ఉండాలి..ఎమ్మెల్యేలకు కాదు... సలహాదారులుగా మాత్రమే ఉండాలి.. రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం మున్సిపాలిటీలకు నిధులు కేటాయించడం ఇప్పుడు కొత్త కాదు. పనులు చేపట్టడం పై పాలక మండలి ఆధిపత్యం ఉండాలి..కాంగ్రెస్ పార్టీ పాలనలో పాలక మండలికి స్వేచ్ఛ నిచ్చినం.ఆరు సార్లు ఎమ్మెల్యేగా నేను ఏనాడు పాలక మండలిలో జోక్యం చేసుకోలేదు. మున్సిపల్ ఛైర్పర్సన్ స్వతంత్ర్యంగా వ్యవహరించాలని హితబోధ చేశారు. నాటి నుండి నేటి వరకు ధర్మానికి కట్టుబడి ఉన్నా..ఎవరైనా రాజ్యంగ నిబంధనలు గౌరవించాలి...కాంగ్రెస్ పార్టీ అంగట్లో సరుకు కాదు.అని హెచ్చరించారు.జేబు నింపుకోవాలి తాపత్రాయపడే వాళ్ళు ఉన్నారు జాగ్రత్త..పదేళ్లు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు కొట్లాడినాం.రాజకీయం..పదవి అంటే సేవ చేయాలని కోరుకుంటున్నాం.. మీలాగ జేబులు నింపుకుంట లేము.. కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతం తెలియదు..మున్సిపల్ ఎన్నికల్లో టిక్కెట్లు పంచుకోవటానికి నీ సొత్తు కాదు.. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల హక్కు. టార్గెట్ 50..మున్సిపల్‌లో 50 స్థానాల్లో గెలిచి, మున్సిపల్ పై జెండా ఎగుర వేస్తాం..నేను ప్రజా జీవితంలో ఉన్నంత కాలం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల హక్కుల కోసం పోరాటం చేస్తం...నిజమైన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల హక్కుల కోసం ఏ త్యాగానికైనా సిద్ధపడుతా అన్నారు. నేను చివరి శ్వాస వరకు కార్యకర్తల హక్కుల కోసం పోరాడుతా.. ధర్మానికి కట్టుబడి ఉండే వారికి మంచి రోజులు వస్తాయి..నాకు మీరు అండ.. నేను మీకు అండ.. మనకు కాంగ్రెస్ జెండా అండ... అని కార్యకర్తల్లో ఉత్సాహం నింపారు.జగిత్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ పరిశీలకులు వెంకట్ స్వామి మాట్లాడుతూ నిజమైన కార్యకర్తలు ఇబ్బంది పడుతున్నారు వలస వచ్చిన వారు.. ఎంజాయ్ చేస్తున్నారు. తప్పుడు సమాచారంతో వలసలు.. రాజ్యంగ విరుద్ధమైనవి  మేము సమర్థించడం లేదు.కాంగ్రెస్ పార్టీ కోసం జీవన్ రెడ్డి పోరాటం చేస్తున్నారు.రాహుల్ గాంధీ కోసం పని చేస్తున్నారు పార్టీ ఏదైనా ఆయారం.. గయరాంతో నడవదు.. జీవన్ రెడ్డి వంటి వాళ్ళతో పార్టీ బతుకుతది.నిజంగా జీవన్ రెడ్డికి ఎమ్మెల్సీ ఇచ్చి మినిస్టర్ చేయాలి.. కష్ట కాలంలో పార్టీని కాపాడారు.. పదేళ్ల బీ ఆర్ ఎస్ పాలనలో చేయని ఒత్తిడి లేదు..సిద్ధాంతానికి కట్టుబడి ఉన్నారు.ఒత్తిడికి తలవంచితే జీవన్ మినిస్టర్‌గా ఉండేవాడు.. జీవన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ కోసం నిలబడి ఉంటారు.నిజమైన కార్యకర్తలకు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.గ్రామ పంచాయతీ ఎన్నికల్లో స్థానిక నాయకులు, కార్యకర్తల వల్లే స్థానిక సంస్థల్లో గెలుపొందారు. మున్సిపల్ ఎన్నికల్లో స్థానిక ఎన్నికల మాదిరిగా విజయం సాధించడం అంత సులువు కాదు..గాంధీ భవన్ ఎదుట కూర్చొని, నిజమైన కార్యకర్తల కోసం కోట్లాడుతా. తెలంగాణ కోసం తెగించి కోట్లడిన్నం..అదే విధముగా మున్సిపల్ ఎన్నికల్లో తెగించి కొట్లాడి జగిత్యాలలో కాంగ్రెసు పార్టీ జెండా ఎగుర వేయాలి..ప్రతి వార్డులో గెలిచి, జగిత్యాలలో జెండా ఎగుర వేయాలి.పిసిసి దగ్గర జగిత్యాల జిల్లా పరిస్థితులు వివరిస్తాను.కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నారని ప్రశ్నించినవారు జీవన్ రెడ్డి ఒక్కరే అన్నారు.గాజంగి నందయ్య మాట్లాడుతూ కలిసికట్టుగా కృషి చేసి, జగిత్యాల మున్సిపల్ ఎన్నికల్లో జెండా ఎగుర వేయాలన్నారు.జగిత్యాల జిల్లాలోని ఐదు మున్సిపాలిటీల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగుర వేసేలా కృషి చేస్తానని అన్నారు.




## ప్రియాంక గాంధీకి కీలక బాధ్యతలు

**అస్సాం ఎన్నికల ప్యానెల్‌కు నేతృత్వం**

**న్యూఢిల్లీ:** కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీకి ఆ పార్టీ కీలక బాధ్యతలు అప్పగించింది. అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో అస్సాం స్క్రీనింగ్ కమిటీ చైర్‌పర్సన్‌గా ఆమెను నియమించింది. ఐఏసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ ఈ మేరకు అధికార ప్రకటన విడుదల చేశారు. త్వరలో అసెంబ్లీ ఎన్నికలు జరుగనున్న ఐదు రాష్ట్రాలకు స్క్రీనింగ్ కమిటీలను నియమించారు. ప్రియాంక గాంధీ వాద్రా నేతృత్వంలోని అస్సాం స్క్రీనింగ్ కమిటీలో సప్తగిరి శంకర్ ఉలక, ఇమ్రాన్ మసూద్, సిరివెల్ల ప్రసాద్ సభ్యులుగా ఉన్నారు. కాగా, అస్సాంతో పాటు, కేరళ, తమిళనాడు, పుదుచ్చేరి, పశ్చిమ బెంగాల్‌లకు స్క్రీ నింగ్ కమిటీలను కూడా కాంగ్రెస్ పార్టీ ఏర్పాటు చేసింది. కేరళ కమిటీకి మధు సూదన్ మిస్త్రీ అధ్యక్షత వహిస్తారు. సయ్యద్ నసీర్ హు స్సేన్, నీరజ్ డాంగి, అభిషేక్ దత్ సభ్యులుగా ఉంటారు. మరోవైపు తమిళనాడు, పు దుచ్చేరి స్క్రీనింగ్ కమిటీకి టీఎస్ సింగ్ డియో నేతృత్వం వహిస్తారు. యశోమతి ఠా కూర్, జీసీ చంద్రశేఖర్, అనిల్ కుమార్ యాదవ్ సభ్యులుగా ఉంటారు. పశ్చిమ బెంగాల్ కమిటీకి బీకే



హరిప్రసాద్ చైర్‌పర్సన్‌గా నియమితులయ్యారు. మహ్మద్ జావేద్, మమతా దేవి, బీపీ సింగ్ సభ్యులుగా ఉన్నారు. అభ్యర్థుల ఎంపిక, అంతర్గత సంప్రదింపులు వంటి బాధ్యతలను స్క్రీనింగ్ కమిటీలు నిర్వహిస్తాయి.

## కార్యకర్తలను కాపాడుకుంటాం



**బెల్లంపల్లి మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య**

**జనోదయ, బెల్లంపల్లి, జనవరి 4:**

బీ ఆర్ ఎస్ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటామని బెల్లంపల్లి మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య అన్నారు. ఆదివారం పట్టణంలోని ఏఎంసి ఏరియాలోని పార్టీ కార్యాలయంలో నిర్వహించిన బీఆర్ ఎస్ మున్సిపల్ విస్తృతస్థాయి సమావేశంలో మాట్లాడారు. బిఆర్ ఎస్ పార్టీ కోసం అహర్నిశలు కష్టపడుతున్న ప్రతి కార్యకర్తను కాపాడుకుంటామన్నారు. రానున్న కాలంలో నిజమైన కార్యకర్తలకు సముచిత స్థానం కల్పిస్తామని చెప్పారు. మున్సిపల్ ఎన్నికల్లో నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి అన్ని వార్డులలో బీఆర్ ఎస్ మద్దతు అభ్యర్థులను గెలిపించుకోవాలని సూచిం చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ ఎస్ పార్టీ పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ సత్యనారాయణ, బి ఆర్ ఎస్ వి జిల్లా అధ్యక్షుడు శ్రావణ్, పట్టణ యూత్ అధ్యక్షులు అరుణ్‌తో పాటు నాయకులు పాల్గొన్నారు.

# వెనిజులా నుంచి అమెరికా సైన్యాలు వెనుతిరగాలి

**సి పి ఐ (ఎం ఎల్) న్యూడెమోక్రసీ డిమాండ్**

**జనోదయ, గోదావరిఖని**

వెనుజుల నుంచి అమెరికా సైన్యాలను వెనుతిరుగాలని, వెనుజులా దేశ అంతర్గత విషయాలలో అమెరికా జోక్యం చేసుకొని, ఆదేశ అధ్యక్షుడిని, ఆయన భార్యను అక్రమ అరెస్టు చేయడాన్ని ఖండిస్తూ గోదావరిఖనిలో సి పి ఐ (ఎం ఎల్) న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో ఆదివారం ప్లే-కార్డ్స్‌తో నిరసన తెలియజే శారు.ఈ సందర్భంగా ఐ ఎఫ్ టీ యు రాష్ట్ర అధ్యక్షులు ఐ కృష్ణ, సి పి ఐ (ఎం ఎల్) న్యూడెమోక్రసీ జిల్లా సహాయ కార్యదర్శి ఈ నరేష్‌లు మాట్లాడుతూ... అమెరికా ఐక్య రాజ్యసమితి నియమాలను ఉల్లంఘించి, అంతర్జాతీయ న్యాయ సూత్రాలను ఉల్లంఘించి, వెనిజులా దేశంలోని ఆయిల్ సంపదలను, నిక్షేపాలను కొల్లగొట్టడానికి తప్పుడు ఆరోపణలతో వెనిజులా దేశం పై దాడి చేసి, ఆ దేశ అధ్యక్షుడిని, ఆయన భార్యను




అమెరికన్ సైన్యాలు అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. వెనుజులా సార్వభౌమాధికారాన్ని దెబ్బతీసే ఈ చర్యలను మానుకోవాలని వెనిజులా దేశ అంతర్గత విషయాలలో అమెరికా జోక్యాన్ని తీవ్రంగా ఖండిం చారు. ఆ దేశ ప్రజల ప్రజాస్వామిక హక్కులను కాలరాయడం ఆ దేశ ప్రజ లు ఎన్నుకున్న ప్రభుత్వాన్ని అమెరికా ఏ విధంగా తొలగిస్తుందని ప్రశ్నించారు. ఆ దేశ ప్రజల ప్రజాస్వామిక హక్కులపై అమెరికా దాడిగా అభివర్ణించారు. ప్ర పంచ దేశాల ప్రజలు అమెరికా చర్యల ను తీవ్రంగా ఎండగట్టాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సి పి ఐ (ఎం ఎల్) న్యూడెమోక్రసీ జిల్లా నాయ కులు బి అశోక్, చిలుక శంకర్, ఈదు నూరి రామకృష్ణ, ఐ రాజేశం, జీ మల్లే శం, ఎం కొమరయ్య, ఐ ఎఫ్ టీ యు నాయకులు పి మొండయ్య, ఎన్ రాజేం దర్, గుండు రాజయ్య, ఎస్ ప్రసాద్, కే ఎల్లయ్య, కే ధర్మేందర్, ఏ చంద్రయ్య, గడ్డి రాజు, అజయ్, కాంపెల్లి మల్లేశం, ప్రేమ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కంటి వైద్య శిబిరం విజయవంతం



**జనోదయ, బెల్లంపల్లి, జనవరి 4:**

బెల్లంపల్లి మండలంలోని బుధకుర్దు గ్రామపంచాయతీ పరిధిలోగల ఇందిరానగర్ లో ప్రభాస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరం విజయవంతమైంది. కంటి వ్యాధులకు సంబంధించి 256 మంది కంటి పరీక్షలు చేయించుకోగా 20 మందికి మూడు రోజుల్లోగా ఆపరేషన్ లు నిర్వహిస్తామని, కంటి అద్దాలు అందిస్తామని నిర్వాహకులు బత్తుల రవి తెలిపారు. ఈ కార్యక్రమంలో కంటి వైద్య నిపుణులు డాక్టర్ రఘునందన్ ,సర్పంచ్ వెంబడి రాణి, మాజీ జెడ్పీటిసి కారుకూరి రామ్ చందర్, బెల్లంపల్లి రూరల్ సీఐ హనూక్, నాయకులు వెంబడి సురేష్‌తో పాటు పలువురు ఆర్‌ఎంపీలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఈనెల 9న ముగ్గుల పోటీలు



**జనోదయ, బెల్లంపల్లి, జనవరి 4:**

బెల్లంపల్లి పట్టణంలోని శ్రీ సరస్వతి శిశు మందిర్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ఈనెల 9న మధ్యాహ్నం 1 గంటకు హిందూ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించనున్నారు. ముగ్గుల పోటీల్లో పాల్గొనే మహిళలు 8వ తేదీ తమ వివరాలను రిజిస్ట్రేషన్ చేసుకోవాలని నిర్వాహకులు తెలిపారు. గెలుపొందిన విజేతలకు మొదటి స్థానం కింద రూ 6 వేలు, రెండవ స్థానం కింద రూ 4 వేలు, మూడవ స్థానం కింద రూ 2500 విలువగల బహుమతులు అందించనున్నారు. ముగ్గుల పోటీల్లో పాల్గొనే ప్రతి మహిళకు కన్సోలేషన్ బహుమతి అందజేయనున్నారు.

# 'ఒలింపిక్స్-2036' నిర్వహణకు సన్నద్ధం

**ప్రధాని మోదీ**

**న్యూఢిల్లీ:** 'ఒలింపిక్స్-2036' క్రీడల నిర్వహణకు భారత్ పూర్తిస్థాయిలో సన్నద్ధమవుతోం దని ప్రధాన మంత్రి నరేంద్రమోదీ అన్నారు. గత పదేళ్లలో అంతర్జాతీయ క్రీడలకు భారత్ వేదికగా నిలిచిందని చెప్పారు. వారణాసిలో 72 వ జాతీయ వాలీబాల్ ఛాంపియన్‌షిప్ పోటీలను ప్రధాని ప్రారంభించారు. ఈ సందర్భం గా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆయన మాట్లాడారు.గత దశాబ్ద కాలంలో భారత్‌లో 20కిపైగా అంతర్జాతీయ క్రీడా పోటీలు నిర్వహించామని ప్రధాని గుర్తు చేశారు. అండర్-17 ఫిఫా వరల్డ్‌కప్, హాకీ వరల్డ్ కప్, చెస్ టోర్నమెంట్ లాంటి అంతర్జాతీయ ఈ



వెంట్లకు భారత్ ఆతిథ్యం ఇచ్చింద న్నారు. 2030లో జరిగే కామన్వెల్త్ గేమ్స్ కూడా భార త్‌లోనే జరగనున్నాయని తెలిపారు. 2036లో ఒలింపిక్ క్రీడల కోసం భారత్ పూర్తిస్థాయిలో సన్నద్ధమవుతోంద ని చెప్పారు.భారత్ అభివృద్ధి వృత్తాంతా న్ని ప్రధాని మోదీ వాలీబాల్ క్రీడతో పోల్చారు. ఏ విజయమైనా ఒక్కరితో సాధ్యం కాదనే విషయాన్ని ఈ వాలీబాల్ క్రీడ తెలియజేస్తుందని, మన సమన్వయం, విశ్వాసం, జట్ల సంసిద్ధతపైనే మన విజయం ఆధారపడి ఉంటుందని అన్నారు. ఇందులో ప్రతి ఒక్కరి పాత్ర, బాధ్యత ఉంటుందని, వాటిని నెరవేర్చి నప్పుడే మనం విజయం సాధిస్తామని చెప్పారు.

## టీ 10 లీగ్ క్రికెట్ మ్యాచ్ ప్రారంభం



**జనోదయ, బెల్లంపల్లి, జనవరి 4:**

బెల్లంపల్లి ఏఎంసీ నెంబర్ 2 గ్రౌండ్‌లో మత్తమారి రాజమల్లు జ్ఞాపకార్థం మెగా టి టెన్ లీగ్ క్రికెట్ మ్యాచ్‌ను ఆదివారం క్రికెట్ క్రీడాకారుడు మహమ్మద్ బాయ్, మాజీ మున్సిపల్ చైర్మన్ మత్తమారి సూరిబాబు, పీసీసీ సభ్యులు చిలుముల శంకర్, టీపి సి సి రాష్ట్ర ప్రచార కమిటీ కన్వీనర్ నాతరి స్వామి లు ప్రారంభించారు. మ్యాచ్ లో మొదటి బహుమతి కింద రూ1,11,111, రెండవ బహుమతి కింద రూ 55 555 ప్రైజ్ మనీ అందించనున్నారు. విజేతలకు బహుమతులను మత్తమారి సందీప్, మత్తమారి వెంకటరమణలు అందజేయనున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు ఎంఏ నయీమ్, చిన్న రాజం, గెల్లి రాజలింగు, భూపల్లి రాజేశ్వర్, రోడ్డ శ్యామ్,శ్రీనివాస్, మత్తమారి శ్రీనివాస్, అప్సర్ బాయ్, దావ రమేష్, పీక లక్ష్మణ్, గంధం రమేష్, బండి శ్రీనివాస్, విజ్జగిరి రవి, లెంకల శ్రావణ్‌లతోపాటు క్రీడాకారులు పాల్గొన్నారు.

# కళ్లు తెరిచిన ఆస్ట్రేలియా దిగ్గజం

**ఇది కలా? నిజమా..?**

ఆస్ట్రేలియా మాజీ క్రికెటర్ డామిన్ మార్టిన్ కళ్లు తెరిచాడు. కొన్ని రోజులుగా కోమాలో ఉన్న అతడు ఆదివారం స్పృహలోకి వచ్చాడు. కుటుంబసభ్యులతో మాట్లాడుతున్నాడు కూడా. దాంతో, ఇది కలా? నిజమా? అని డాక్టర్లు సైతం ఆశ్చర్యపోతున్నారు. కోమా నుంచి కోలుకున్న మార్టిన్ ఆరోగ్యం రోజురోజుకు మెరుగవుతోందని వైద్యులు తెలిపారు. త్వరలోనే అతడిని ఐసీయూ నుంచి వేరే వార్డుకు తరలిస్తామని చెప్పారు.ఒకప్పుడు విధ్వంసక ఆటగాడైన డామిన్ మార్టిన్ మెనింజిటైటిస్ జబ్బుతో బాధపడుతున్నాడు. 54 ఏళ్ల వయసున్న మార్టిన్ డిసెంబర్ 26న తీవ్ర అనారోగ్యానికి గురయ్యాడు. దాంతో, కుటుంబ సభ్యులు అతడిని వెంటనే బ్రిస్బేన్‌లోని ఆస్పత్రికి తీసుకెళ్లారు. అక్కడ మార్టిన్ అరోగ్యం మరింత క్షిణించడంతో ఐసీయూలో చికిత్స అందించారు. అతడు కోమాలోకి వెళ్లడంతో ఇక కోలుకోవడం కలే అనకున్నారంతా. కానీ, అనూహ్యంగా మార్టిన్ వారంలో రోజుల తర్వాత కళ్లు తెరిచాడు. మనుషులను గుర్తుపడుతూ.. మాట్లాడుతున్నాడు కూడా. అతడు వైద్యానికి వేగంగా స్పందిస్తు



మన సింగరేణి

సోమవారం
05.01.2026



# అసాంఘిక కార్యకలాపాలకు
# సింగరేణి 2ఏ బ్రిడ్జ్ అడ్డా

- అక్కడే నేరచరితుల మాకామ్
- తుమ్మ పొదల్లో పేకాట డెన్‌లు

జనోదయ : గోదావరిఖని

సింగరేణి ఆర్జీ-1 పరిధి గోదావరి ఖని 2ఏ బ్రిడ్జ్ ప్రాంతం గంజాయి ప్రియులకు, నేరచరితులకు, పేకాట వ్యసనపరులకు అడ్డాగా మారింది. చీకటైతే అటువైపు వెల్లడానికి సాధారణ జనం జంకుతున్నారు. అంతా ఖాళీ ప్రదేశం, గుబురు చెట్లు పెరగదంతో ఆ ప్రాంతమంతా నిర్మానుష్యంగా తయారయ్యుంది. సుమారు 5 ఎకరాల స్థలంలో కేవలం మూడు, నాలుగు ఇండ్లు మాత్రమే ఉండడంతో ఆ ప్రాంతం అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారింది. కొంత మంది నేర చరితులు అక్కడున్న తుమ్మపొదలను మాకాంగా మార్చుకున్నారు. పొదల్లో అన్ని రకాల కార్యకలాపాలు నిర్వహించుకునేందుకు డెన్‌లను ఏర్పాటు చేసుకున్నారు. పొద్దున నుంచి అర్ధరాత్రి వరకు ఆయా డెన్ లలో గడుపుతున్నారు. అక్కడే ముందు ప్రాంతానికి చెందిన కొంత మంది నేరచరితులు, జులాయిగా తిరిగే యువతను పోగుచేసి గంజాయి, పేకాట లాంటి కార్యకలాపాలు కొనసాగిస్తున్నట్టు తెలుస్తోంది. గంజాయి మత్తులో ఉండే జులాయిలు ఏం చేస్తున్నారో ఏమో వాళ్ళకే తెలియడం లేదు. శనివారం సింగరేణి సెక్యూరిటీ గార్డులపై జరిగిన దాడి ఇదే కోవకు కిందకే వస్తుంది.



గంజాయి మత్తులో ఉంది పిదుగుద్దులు గుద్దినట్టు తెలుస్తున్నది. పొరపాటున ఎవరైనా వారి డెన్‌ల వైపు పోయారో ఇక అంతే సంగతి. ఆ ప్రాంతంలో ఎక్కువ గంజాయి, పేకాట బ్యాచ్‌కు దర్శనం ఇస్తాయి. ఇలాంటి వారిపై పోలీసుల లాఠీకు పనిపెట్టాల్సిన అవసరం ఎంతైనావుంది. ఇప్పటికైనా పోలీసు ఉన్నతాధికారులు 2ఏ బ్రిడ్జ్ ప్రాంతంలో గస్తీని పెంచాల్సిన అవసరం ఎంతైనావుంది.

## సెక్యూరిటీ గార్డులపై దాడి చేసిన డ్రగ్స్ మూకలపై కఠిన చర్యలు తీసుకోవాలి

- సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ ఆర్జీ-1 అధ్యక్షులు ఎం.ఎ.గౌస్ డిమాండ్

జనోదయ, గోదావరిఖని

సింగరేణి సెక్యూరిటీ గార్డులపై దాడి చేసిన డ్రగ్స్, గంజాయి మూకలపై కఠిన చర్యలు తీసుకోవాలని సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ (ఏఐటి యుసి) ఆర్జీ వన్ అధ్యక్షులు ఎం.ఏ.గౌస్ డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన ఆదివారం సింగరేణి ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న భాధిత సెక్యూరిటీ గార్డులను పరామర్శించారు. ఈ సం దర్భంగా గౌస్ మాట్లాడుతూ... సెక్యూరిటీ గార్డులకు భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. నిరాయుదులైన సెక్యూరిటీ గార్డ్స్‌కు రక్షణ టూల్స్ అందించాలని కోరారు. అదేవిదంగా సింగరేణి సంస్థలో వారి సంఖ్యను పెంచాలని సూచించారు. డ్రగ్స్, గంజాయి మాఫియాను అరికట్టే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, ఇలాంటి చర్యలకు పాల్పడుతున్న వారిని కఠినంగా శిక్షంచాలన్నారు. దాడుల్లో గాయపడ్డ ప్రైవేటు సెక్యూరిటీ గార్డ్ కు మెరుగైన వైద్యం అందించాలని సింగరేణిని కోరారు.



## మంచిర్యాల మోడల్ స్కూల్‌ను సందర్శించిన పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ



జనోదయ ,మంచిర్యాల ప్రతినిధి

మంచిర్యాల జిల్లా కేంద్రంలోని రాజీవ్ నగర్‌లో ఉన్న మోడల్ స్కూల్‌ను పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో స్నేహపూర్వకంగా మాట్లాడి వారి విద్యా ప్రగతి, పాఠశాలలో అందుతున్న సదుపాయాలపై వివరాలు తెలుసుకున్నారు.విద్యార్థులకు అవసరమైన మౌలిక వసతులు, భవిష్యత్తులో కల్పించాల్సిన సదుపాయాలపై అధికారులతో చర్చించిన ఎంపీ , ప్రభుత్వం విద్యకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను సాధించేందుకు కష్టపడి చదవాలని సూచించారు. అనంతరం విద్యార్థులతో కలిసి అల్పాహార విందులో పాల్గొని వారి సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకున్నారు. విద్యార్థుల సంక్షమం, నాణ్యమైన విద్య కోసం తనవంతు పూర్తి సహకారం అందిస్తానని ఎంపీ గడ్డం వంశీకృష్ణ భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాభివృద్ధికి నిధులు మంజూరు చేయాలి

జనోదయ : మందమర్రి, జనవరి 4:

మండలంలోని పులిమడుగు గ్రామాభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని కోరుతూ పెద్దపెల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణకు వినతి పత్రం అందచేశారు. ఆదివారం ఎంపీ కార్యాలయంలో గ్రామ కాంగ్రెస్ నాయకులు పులిమడుగు అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని కోరుతూ వినతి పత్రం అందచేశారు. ఈసందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ గ్రామంలోని వాగుపై వంతెన నిర్మాణం చేపట్టాలని, గ్రామం లోని నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని, గ్రామం లోని సోలార్ రోడ్డు గుంతలు పడి అధ్వాన్నంగా మారిందని, రోడ్డుకు మరమ్మతులు చేపట్టి రైతుల ఇబ్బందులు తీర్చాలని, నీటి సమస్య పరిష్కారానికి విశాఖ ట్రస్టు నుండి 10 బోర్ వెల్ లు ఏర్పాటు చేయాలని కోరారు. వీటిపై సానుకూలంగా స్పందించిన ఎంపీ వంశీకృష్ణ గ్రామాభివృద్ధికి నిధులు



మంజూరు చేసి గ్రామాభివృద్ధికి కృషి చేస్తానని బరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు భూక్యా రాజు, మోహన్, ఇస్లావత్ ప్రేమ్ సాగర్‌లు పాల్గొన్నారు.



# వెనెజువెలా తాత్కాలిక అధ్యక్షురాలిగా డెల్సీ రోడ్రిగ్స్

వెనెజువెలా అధ్యక్షుడు నికోలస్ మదురోను అమెరికా సైన్యం బంధించడంతో తాత్కాలిక అధ్యక్షురాలిగా ఆ దేశ ప్రస్తుత ఉపాధ్యక్షురాలు డెల్సీ రోడ్రిగ్స్ నియమితులయ్యారు. రోడ్రిగ్స్‌ను తాత్కాలిక అధ్యక్షు రాలిగా నియమిస్తున్నట్లు ఆ దేశ సుప్రీంకోర్టు ప్రకటించింది. అమెరికా సైన్యం వెనెజువెలా రాజధాని కారకాస్‌పై మెరుపుదాడి చేసి.. ఆ దేశా ధ్యక్షుడు నికొలస్ మదురోను, ఆయన భార్యను తీసుకెళ్లింది. దాంతో పరిపాలనా కొనసాగింపు, దేశ రక్షణను దృష్టిలో పెట్టుకొని ఈ నిర్ణయం తీసుకున్నట్లు సుప్రీంకోర్టు వెల్లడించింది. లిగా సోషలిస్ట్ పార్టీ వ్యవస్థాపకుడు, వామపక్ష గెరిల్లా నాయకుడు జార్జ్ ఆంటోనియో కుమార్తె అయిన డెల్సీ రోడ్రిగ్స్ 1969లో కారకాస్‌లో జన్మించారు. మదురో ప్రభుత్వంలో ఆమె కమ్యూనికేషన్, విదేశాంగ మంత్రిగా విధులు నిర్వర్తించారు. 2018లో ఉపాధ్యక్షురాలిగా నియమితుల య్యారు. ఉపాధ్యక్షురాలి స్థానంతో పాటు ఆర్థిక, చమురు మంత్రిత్వ శాఖల మంత్రిగా కొనసాగారు.వెనెజువెలాలోని చమురు కోసం ట్రంప్ సుంకాలు విధించిన వేళ ఆ దేశాన్ని ద్రవ్యోల్బణం నుంచి బయటపడేయడంలో డెల్సీ కీలకపాత్ర పోషించారు. మదురోకు విశ్వసనీయురాలిగా ఆమె పేరు తెచ్చుకున్నారు.



56 ఏళ్ల డెల్సీ రోడ్రిగ్స్‌కు అమెరికా అధ్యక్షుడు సైతం మద్దతిస్తున్నట్లు తెలిసింది. వెనెజువెలాను మళ్లీ గొప్పగా మార్చడానికి ఏం అవసరమో.. ఆ పనులను చేయడానికి డెల్సీ రోడ్రిగ్స్ సానుకూలంగా ఉందని పేర్కొ న్నారు. సరైన పరివర్తన వచ్చే వరకు వెనెజువెలా అమెరికా పిడికిటే ఉంటుందని స్పష్టం చేశారు.

# పొన్నారం వాసుల తాగునీటి కష్టాలు తీర్చిన సర్పంచ్



**జనోదయ మందమర్రి జనవరి 4:**
మండలంలోని పొన్నారం గ్రామపంచాయతీలో గత ఆరు నెలలుగా నెలకొన్న తాగునీటి సమస్యను గ్రామ సర్పంచ్ పెంచాల మధు పరిష్కరించారు. గ్రామానికి సరఫరా అయ్యే తాగునీటి బోర్ వెల్ మోటార్ చెడిపోయి తాగునీటి సరఫరా నిలిచిపోయిందని ఇటీవల జరిగిన ఎన్నికల ప్రచారం సందర్భంగా గ్రామస్తులు తెలుపడంతో సర్పంచిగా గెలిస్తే నెల రోజుల లోపు తాగునీటి సమస్య పరిష్కారిస్తానని మాట ఇచ్చాడు. ఇచ్చిన మాటకు కట్టుబడి తాగు నీటి బోర్ వెల్‌కు నూతన మోటార్ ను ఆదివారం ఏర్పాటు చేశారు. తాగునీటి సరఫరా ఇబ్బందులు తీరడంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తు సర్పంచ్ ను అభినందించారు.పొన్నారం గ్రామ పంచాయతీ పరిధిలోని జిల్లా పరిషత్ పాఠశాలను ఇటీవల సర్పంచ్ మధు సందర్శించగా విద్యార్థులు పాఠశాలలో మైదానాన్ని చదును చేయాలని కోరగా మైదానం అభివృద్ధికి హామీ ఇచ్చారు. ఇచ్చిన హామీకి కట్టుబడి ఆదివారం పాఠశాల మైదానం చదును పనులు చేపట్టారు. మైదానం చదును పనులు చేపట్టిన సర్పంచ్‌ను పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు అభినందించారు. ఈ కార్యక్రమంలో వార్డ్ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.


# గ్రంథాలయాల్లో అవసరమైన పుస్తకాలు

**పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ**



**జనోదయ : మంచిర్యాల**
గ్రంథాలయాల్లో పాఠకులకు, ఉద్యోగార్థులకు అవసరమైన పుస్తకాలు అందుబాటులో ఉంచడం జరుగుతుందని పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని కేంద్ర గ్రంథాలయాన్ని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్‌తో కలిసి గ్రంథాలయంలో కల్పించిన సౌకర్యాలను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యా రంగం, గ్రంథాలయాల అభివృద్ధికి ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతుందని తెలిపారు. జిల్లాలోని గ్రంథాలయాలలో పాఠకులకు, పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యే అభ్యర్థులకు అవసరమైన పుస్తకాలు, సామాగ్రి సమకూర్చడం జరిగిందని తెలిపారు.ప్రభుత్వం ఉద్యోగ నియామకాలు చేపట్టి అనేక మంది నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పిస్తుందని తెలిపారు. జిల్లాలో గ్రంథాలయాల అభివృద్ధికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని, పాఠకులకు, అభ్యర్థులకు అవసరమైన త్రాగునీరు, ఇతర మౌలిక సదు పాయాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. పోటీ పరీక్షలకు సన్నద్ధమవుతున్న అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# కేసీఆర్ నాయకత్వంలో మరో జలపోరాటం



- కృష్ణా జలాల్లో తెలంగాణ వాటా ఎంతనో కూడా రేవంత్‌కు అవగాహన లేదు
- వీళ్లు తెలంగాణ నీటి హక్కులను కాపాడుతరా..?
- కృష్ణా జలాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అన్యాయాన్ని ప్రజాక్షేత్రంలో ఎండగడుతాం
- మాజీ మంత్రి హరీశ్‌రావు వెల్లడి



**మళ్లీ తెలంగాణ సెంటిమెంట్ రెచ్చగొడుతున్న బీఆర్ఎస్ నేతలు : జగ్గారెడ్డి**



**హైదరాబాద్ :** అసెంబ్లీలో తాము పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇస్తే.. వాళ్ల బండారం బయటపడుతుందనే తమకు అవకాశం ఇవ్వలేదని మాజీ మంత్రి హరీశ్ రావు విమర్శించారు. అయినా తాము ఊరుకునేది లేదని, కృష్ణా జలాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అన్యాయాన్ని ప్రజాక్షేత్రంలో ఎండగడుతామని చెప్పారు. సాగునీటి ప్రాజెక్టులపై తెలంగాణ భవన్‌లో ఆదివారం పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చిన హరీశ్ రావు.. కేసీఆర్ నాయకత్వంలో మరో జలపోరాటానికి శ్రీకారం చుడుతామని చెప్పారు. 'అసెంబ్లీలో మేం పీపీటీ ఇస్తే, కాంగ్రెస్ బండారం బయట పడిపోతుందని భయపడి మాకు ఆ అవకాశం ఇవ్వలేదు. అయినా మేం ఊరుకోం.. కృష్ణా జలాల్లో కాంగ్రెస్ చేస్తున్న అన్యాయాన్ని ప్రజాక్షేత్రంలో ఎండగడతాం. కేసీఆర్ నాయకత్వంలో మరో జల పోరాటానికి శ్రీకారం చుడతాం' అని చెప్పారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత తొలిసారి కాంగ్రెస్ పాలనలోనే కృష్ణా జలాల్లో అతి తక్కువ నీటి వినియోగం జరిగిందని అన్నారు.అసలు కృష్ణా జలాల్లో తెలంగాణ వాటా ఎంతనో కూడా అవగాహన లేని వీళ్లు నీటి హక్కులను కాపాడుతరా..? అని ఎద్దేవా చేశారు. రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుపై రేవంత్ రెడ్డి అబద్ధాలను సాక్ష్యలతో సహా ఎండగట్టారు. ఎస్ఎల్‌బీసీపై ఉత్తమ్‌కుమార్ రెడ్డి, రేవంత్ రెడ్డి ఉద్దెర మాటలు మాట్లాడుతున్నారని హరీశ్‌రావు విమర్శించారు.

**మళ్లీ తెలంగాణ సెంటిమెంట్ రెచ్చగొడుతున్న బీఆర్ఎస్ నేతలు : జగ్గారెడ్డి**

ఆంధ్రప్రదేశ్ నీళ్ల దోపిడి చేస్తుందంటూ మళ్లీ తెలంగాణ సెంటిమెంట్‌ను రెచ్చగొడుతున్నారని బీఆర్ఎస్ పార్టీ అగ్రనేతలపై పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ తూర్పు జగ్గారెడ్డి మండిపడ్డారు. ఆదివారం హైదరాబాద్‌లోని గాంధీ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో తూర్పు జగ్గారెడ్డి మాట్లాడుతూ నీళ్ల వ్యవహారంలో బీఆర్ఎస్ నేతలు వ్యవహరిస్తున్న తీరును ఎండగట్టారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మించిన తర్వాతే తెలంగాణకు నీళ్లు వచ్చినట్లు మాజీ మంత్రి హరీశ్ రావు మాట్లాడారంటూ వ్యంగ్యంగా అన్నారు. కాళేశ్వరం వల్లే తెలంగాణ ప్రజలు నీళ్లు తాగుతున్నారని ప్రచారం చేశారని బీఆర్ఎస్ అగ్రనేతలపై ఆగ్రహం వ్యక్తం చేశారు.మీ పాలనలో అసలు ఎన్ని ప్రాజెక్టులు నిర్మించారంటూ బీఆర్ఎస్ నేతలను ఈ సందర్భంగా ఆయన సూటిగా ప్రశ్నించారు. కృష్ణా జలాలపై సీఎం రేవంత్, భారీ నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వాస్తవాలు మాట్లాడారని పేర్కొన్నారు. మాజీ ప్రధాని నెహ్రూ హయాంలో నాగార్జున సాగర్, శ్రీశైలం ప్రాజెక్టులు నిర్మాణం జరిగిందని జగ్గారెడ్డి గుర్తు చేశారు. ఇక సింగూరు, మంజీరా డ్యాంలు సైతం కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే నిర్మించారని వివరించారు.హైదరాబాద్ మహానగర ప్రజలకు సింగూరు, మంజీరా డ్యామ్‌ల ద్వారా తాగు నీరు అందుతుందని జగ్గారెడ్డి తెలిపారు. సింగూరు, మంజీరా డ్యామ్ నీళ్లు తాగలేదని చెప్పగల రా? అంటూ బీఆర్ఎస్ నేతలను ఆయన నిలదీశారు. 2014లో కల్వకుర్తి, నెట్టెంపాడు, భీమా ప్రాజె క్టులు పూర్తి చేయాలని.. నాటి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు కోమ టిరెడ్డి వెంకట్ రెడ్డి, సంపత్ కోరితే వారిని అసెంబ్లీ నుంచి సస్పెండ్ చేశారని గుర్తు చేశారు. కృష్ణా నదిపై పెండింగ్ ప్రాజెక్టులు నిర్మిం చాలని ఈ పదేళ్లలో మీకు గుర్తు రాలేదా? అని ప్రశ్నించారు.